



"ఐతే మీవారూ నువ్వూ ఇంకా మాట్లాడుకోడం లేదా?" లలిత చిరాకుగా అడిగింది ఉండలేక.

రాధకు వచ్చేంత సిగ్గు ముంచుకొస్తున్నది. ముసిముసిగా నవ్వుతూ—"పోవే! నువ్వు మరీను!" అంది.

"మరీ నీవు అంత పనేమిటిదే, ఇంట్లో ఇంతమంది వుండగా? పోనీ. స్నేహితురాలిని అంత దూరంనుంచి చూసిపోదామని వస్తే కనీసం ఓ రెండు నిమిషాలు మాట్లాడేందుకైనా తీరిక ఉండొద్దూ? ఇక్కడ కూలేసి వెళ్ళావ్!"

రాధకు ఏటూ తోచటం లేదు. లలిత తన పోరడంవల్ల పరాసరి అత్తవారింటి దగ్గరే మానిపోవాలని ఇప్పుడు వచ్చింది. వచ్చి ఇలా సాధిస్తూంది... మనోవైపున మేపడిగే సమయం అయింది. (ఎవరూ మేడదిగుతారుకి ఆయన! లలిత అన్నట్టు "వారూ, మా...వా...రు!") రాధకు తన భర్తను తల్చుకొ చెప్పటానికి ఎక్కడలేని సిగ్గు వచ్చేసింది. మేను పులకరించింది. ఏదో మధురమైన భావన ఆమె శరీరాన్ని పూర్తిగా సిగ్గుతో ముంచింది. ముఖంలోకి రక్తం పొంగివచ్చి చెంపలు ఎరుపెక్కి అందం వచ్చేసింది.

లలిత అది కనిపెట్టి "మాట్లాడవేంటి?" అంది.

రాధ నేలకని—"లలీ నీ పెళ్ళి అయిన తర్వాత నీకే తెలుసుందిలేవే!" అంది.

"అబ్బ! నీలాగ, వచ్చినదాన్ని ఓ మూలన కూర్చోబెట్టి మాత్రం వెళ్ళనులే. ఇక్కడ నీకు గంపెడుమంది ఉండగా నే నాతో మాట్లాడడానికి గగనమౌతుంది. ఇంకా రేపు మీఆయన నీతో మాట్లాడేప్పుడు వచ్చిన వాళ్ళను బయటనుండే పనిమనిషితో గెంటించమంటావు కాబోలు అంతేనా?" లలిత కసిగా అంది.

రాధ నవ్వుకున్నది మనసులో.

"ఛ! అది కాదులేవే. నేను చెబితే అర్థం కాదు నీకు! అసలు నేను చెప్పలేను" అంది.

"అహా!" అంది హేళనగా లలిత.

లలితకు అప్పుడప్పుడు కథలు చదివే అలవాటుంది. కోడళ్ళకు భర్తలతో సరిగా ఓ నిమిషం మాట్లాడ్డానికి కూడ తీరిక లేకుండా బండచాకిరి ఉంటుందని కొన్ని కథల్లో చదివింది. రాధకుకూడ అటువంటి గయ్యాళి అత్త - ఆడబడుచులు ఉండొచ్చనిపించింది. కాని ఈ యింట్లో అటువంటి లక్షణాలు ఏమీ అగుపించడం లేదు. పైగా తన అత్తగారూ ఆడబడుచులు, తోటికోడలు ఎంతో మంచి వారని ఒకతెకు గారాబం చేస్తున్నారు. ఆ రోజు తాను రాధను చూడ్డానికి వచ్చానని తెలిసి ఇంట్లోకి తీసుకెళ్ళి కూర్చోబెట్టింది దాని అత్తగారే! తర్వాత అందరితో రాధతో కాఫీ ఫలహారాలు పంపించింది. అంత మంచి మర్యాదస్తురాలిని ఓపికవున్న ఆవిడను చూస్తుంటే తనతల్లిని చూసినంత సంతోషం కలిగింది లలితకు.

ఆమె అప్పుడప్పుడు 'అరేయ్ బుజ్జీ! రాధా! యీ చిన్ని పని అత్తయ్య దగ్గర కూర్చొమని చెప్పరా! నేనేనా మాట్లాడదామంటే పని తెమలనూ తెగదు; ముడిపడదాయెనూ!" అంటుంది. ఐనా రాధ పది నిమిషాలకు ఒకసారి అటువెళ్తూ, ఇటువెళ్తూ "వినుకోకే లలీ! ఇప్పుడే వస్తా" అంటూ వెళ్తుందే కాని, యింతకూ రాదు. అప్పటికే తానువచ్చి గంట పైన కావస్తున్నది. చివరకు బాగా అటుకేసి వెళ్తున్న రాధను చేయి పట్టి లాగి కూర్చోబెట్టింది.

రాధ మేడపైనుండి అప్పుడే దిగివస్తున్న భర్తను చూసి చటుక్కున నిల్చుంది. మా రాధ ఇంతగా ఆరాధించే వ్యక్తి ఎవరాఅని లలిత తేరిచూసింది. ఆయన ఒకతడవ ఇద్దరికేసి తలెత్తిచూసి నీళ్ళ బావిదగ్గరకు వెళ్ళబోతూ అక్కడ నీళ్ళు లేకపోవడం చూసి వంటింట్లోకి వెళ్ళాడు. రాధ వెంటనే వెళ్ళి బావిలోనుండి చేదతో నీళ్ళుతీసి బకెట్టులో పోస్తోంది. ఆయన తిరిగి వంటింటి గదినుండి వచ్చేప్పటికి నీళ్ళు నిండాపోసి పెట్టింది. ఆయన భార్యను చూసి తిప్పుకోబోయాడు నవ్వునవ్వూ. కాని రాధ గబగబ లలితదగ్గరకు వచ్చేసింది. అప్పుడే లలిత అనుకున్నది—"ఇంకా వీళ్ళు మాట్లాడుకోడం లేదని." కళ్ళు పెద్దగా చేస్తూ ఆశ్చర్యంగా రాధ ముఖంలోకి చూసింది లలిత. రాధకళ్ళ సిగ్గుతో బరువెక్కి క్రిందికి పడిపోయింది.

"లలితలో చిన్నతనం ఇంకా విడువలేదని కాదు; కాని పెద్దతనం మాత్రం పూర్తిగా రాలేదు. అసలు పెళ్ళి అయినాక గాని రాదు" అనుకున్నది రాధ.

లలిత తనస్నేహితురాళ్ళెందరో పెళ్ళిళ్ళుచేసుకుని కాపురాలు చేస్తుండటం చూస్తున్నది. వాళ్ళుమాత్రం సాఫీగా మాట్లాడుకుంటారు. అన్యోన్యంగా చిలకా గోరువంకల్లాగ

ఒక ఫైర్ స్టేషన్‌కి ఫోన్ కాల్ వచ్చింది.

"హల్లో!"

"హల్లో!"

"మంటలు. మంటలు"

"ఎక్కడ?"

"మా యింట్లో"

"మీ యింట్లో ఏ...ప్రాంతంలో?"

"వంట యింట్లో"

"అది సరేనయ్యా! మేం ఎట్లా రావాలి?"

"మీకు ఎఱ్ఱకారు లేదూ? దాంట్లో రండి"

ఏ.ఎల్. ఎస్. మూర్తి, సికింద్రాబాదు.

వుంటారు. ముఖ్యంగా సుమిత్ర, దాని మొగుడు ఎంత ప్రేమగా వుంటారని. అబ్బ! వాళ్ళు పూర్వజన్మలో కూడ దంపతులై వుండవచ్చు ననిపిస్తుంది. వాళ్ళిద్దరూ ఒకర్ని విడిచి ఒకరు బ్రతకలేరన్నంత ఇదిగా వుంటారు. ఎప్పుడైనా పుట్టింటికి తీసుకెళ్ళడానికి ఎవరైనా వచ్చినప్పుడు దానిబాధ, ఆందోళన, ఇంతా అంతా కాదు. అక్కడకు వెళ్ళినా దానిమనసు మాత్రం భర్తదగ్గిరే వుంటుంది. తిరిగివచ్చి భర్తను చూసినతర్వాతనే దానికి ఉత్సాహం, బలం వస్తుంది. కాబట్టి ఇంత చిన్న పనికూడ ఆయన్ని ముట్టనివ్వదు. జుట్టుకు నూనె పెట్టడం దగ్గర నుండి అన్నం పెట్టి దగ్గరవుండి తినిపించేవరకు చేస్తుంది. ఇక సుందరి, దాని చేతులతో ఒక్కొక్కప్పుడు ఇక్కడ అన్నం తినిపించుతుందట. కొందరు కలకాలమెలసి ఉంటూ కూడ వసపిట్టలాగ వాగుకుంటూవుంటారు. కాని రాధభర్తమాత్రం రాధను కనీసం ఒకతడవ కన్నెత్తి చూసైనాకూడ చూడకపోవడం లలితకు ఆశ్చర్యమనిపించింది. పెళ్ళాంతో మాట్లాడటం ఆయనకు సిగ్గుకావచ్చు ననిపించింది. కాని మొగవాడికి సిగ్గేమిటి? అసలు భార్య సిగ్గుపడితే భర్తసుందలించాలి గాని!

"లలితా ఇంకొక్క గంట ఓపిక పట్టకూడదూ! తర్వాత సాయంత్రంవరకు మనం మాట్లాడుకోవచ్చు" అన్నది రాధ.

"అబ్బ! మళ్ళీ అదేపాట! మీ అత్తవుండనే ఉందిగా. ఆమె చేసుకోలేదా పని?"

"ఎందుకు చేసుకోలేదు! కాని పాపం ఆమె చేస్తుంటే చూస్తూ వుండలేనే!' అన్నది.

"పోనీ, మీ తోడికోడలు మాటో మరి?" అంది లలిత.

"పాపం, ఆమె మాత్రం ఎన్నిపనులు చేస్తుంది చెప్పు? ఐనా 'టైం'కు వంట అందించవద్దూ?"

"ఇంత ప్రొద్దున్నే వంట అందించడమేమిటే? ఎవరికి ఇంతకూ?" అని అడిగింది.

రాధ, తన భర్తకు అని చెప్పలేక సిగ్గుపడింది. లలిత అర్థం చేసుకుని "ఓహో రాణీగారి రాజాగారికా?" అందిన నవ్వుతో, రాధ తెచ్చిపెట్టుకున్న కోపంతో "పోవే వసపిట్టా!" అని నవ్వింది.

"అవును గాని ఇక్కడ నే వంటూ వున్న సంగతి మర్చిపోతేనే?" అంది.

రాధ బావికేసి చూసింది. అతను అక్కడే నిలబడి ఉన్నాడు. అధాటుగా పరుగెత్తి వంటయింట్లోనుండి వేడినీళ్ళు తెచ్చి భావి గర పబ్బు అదీ, అయిపోయింది. భర్త తలక్రిందికి దించుకుని తప్పుకున్నాడు. రాధ వంటఇంట్లోకి వెళ్ళగానే ఆయనవెళ్ళి స్నానానికి తయారయాడు. నీళ్ళు చాలా వేడిగా ఉండడంవల్ల చన్నీళ్ళకోసం చూస్తుండగానే రాధ వచ్చి చన్నీళ్ళుపోసి సమంగా చేసింది. దగ్గరలోవున్న గోడపైన తువ్వాలు పంచె వేసింది.

లలిత ఇంతవరకూ చూస్తూనే వున్నది. కాని ఆయన మాత్రం పెళ్ళాం వైపుకు ఒక్కతడవకూడ చూడలేదు.

"ఎంత ఇదైనా యింత సేవచేస్తున్న భార్యవైపు ఒకతడవ కన్నెత్తిచూస్తే పోయేదేముంది? కళ్ళు నొచ్చుకుపోవుగా!" అనుకున్నది లలిత.

రాధ చీపురూ, చెంబుతో నీళ్ళు తీసుకుని మేడపైకి వెళ్ళింది. లలిత వైపు చూసి నవ్వుతూ, భర్తవుండే గది శుభ్రం చేయడానికి వెళ్తున్నదని లలిత గ్రహించుకుంది.

తనవైపు చూడకుండా కనీసం ఓ చిరునవ్వైనా నవ్వకుండా వుండే భర్తను రాధ ఇంతబాగా ఎట్లా ప్రేమించుతున్నదో లలితకు అర్థంకాలేదు. 'పైగా ఎంత సహనంగా ఆయనను తోడ్పడుతున్నది!' అనుకున్నది.

అబ్బ! రాధ మొగుడు జలంధరుడా యేమిటే!" కోపంవచ్చింది లలితకు.

'కావచ్చు. రాధకు కూడ తులసికివున్నంత సహనం, భర్తపైన ప్రేమ వున్నవి. దానికి ఎంత ప్రాణంలాంటి ప్రేమ వుంటే అవన్నీ చేస్తుంది! అటువంటప్పుడు భర్త దాన్ని ఎంత ప్రేమించవలసింది?" అనుకున్నది లలిత.

'రాధ దాని మొగుడు ఒకరినొకరు ప్రేమించుకుంటూ పార్వతీ శంకరుడులాగ

# సృష్టి శిల్పము

శ్రీమతి దాక్షాయణి

లేమావి చిగురుల తెన్నగా మెక్కిన
మత్తకోకిలగొంతుకు మధువు
లెందులకు?
అందాలు చిందేటి జాబిలి వెలుగులో
మత్తు ఏమున్నదో మేను పులకింప?
వెన్నెలలు వెదజల్లు నెలరాజు రాకలో
కలువకన్నె కెందుకు మునుసిగ్గు తెరలు?
మత్తుమందు చల్లి మనసుల దోచేటి
పూజాతి కెందుకు మధుర సౌరభము?
వెల్గురేఖలు వెదజల్లు పాపాయి
నవ్వులో
నవరత్న రాసులు రాలు టెందులకు?
విరజాజి పూవులు విరిసేటి కన్నుల
వాలుచూపులలోన వాడి ఎందులకు?
ఎంత చూచినగాని ఎరుగముసుంతైన
సృష్టిశిల్పి చేయు వింతపనులు.

ముంచిదంపతులైతే ఎంత బాగుంటుంది. ఎంత అన్యోన్యంగా వుండవచ్చును!"

అసలు రాధ ఇష్టంలేదేమో ఆయనకు! ఏమంత అందంగా లేదనీ వల్లగా ఉందని అనుకోవచ్చు. ఐతేనేం, ఇవాళ నేనే అందంగా అలంకరించి ఒకతడవ ఆయన మెప్పుచేస్తే!" అనుకుంది లలిత.

"దేవుడిదయవల్ల నా ప్రయత్నం ఫలించి రాధ, దానిమొగుడు రాధకృష్ణుల్లాగ వుంటూ సంసారం చేస్తూ బంగారంలాంటి కొడుకుల బిడ్డలను కని సుఖంగా వుండాలి" అని మనసులో దేవుడిని ప్రార్థించింది.

అప్పుడే అటుకేసి వెళ్తున్న బుజ్జిని పిలిచి "మీ రాధాదేవి చిన్నదగ్గరకు తీసుకెళ్లవూ" అని అడిగింది.

బుజ్జి లలితను రాధ వున్న గదిలోకి తీసుకెళ్లాడు, మేడపైన. గది శుభ్రం చేస్తున్న రాధ లలితనుచూసి కూర్చోమన్నది కుర్చీ చూపిస్తూ. లలిత కూర్చుంటూ రాధ భర్త రాధను సరిగా చూస్తున్నదీ లేనిదీ ఎట్లా అడగాలి అలోచించుకుంటున్నది, ఇంతలో రాధ తోడ్పుకుంటూ దగ్గరగా వచ్చి.

"ఐతే శుక్రవారం వస్తున్నావని ప్రాణి ఇవాళే తోడిపడ్డావేమిటే?" అని అడిగింది.

"సరే! నీకు వారాలు కూడ తెలియడం లేదన్నమాట. ఇవాళే శుక్రవారమే. ఇంత మతిమరుపు ఇప్పటినుంచేనా మరి?" అన్నది. లలిత ఈ విధంగా చూస్తూ. "పాపం భర్త రితనతో సరిగా వుండడం లేదని మనసు మనసులో లేదు" అనుకుంది మనసులో.

"అరె ఇవాళ శుక్రవారమా? నేను గురువారం టైంటేబిల్ ప్రకారం పుస్తకాలు తీసిపెట్టాను" అని రాధ టేబిల్ దగరకు వెళ్లింది. పుస్తకాలను శుక్రవారం నోటీసు ప్రకారం మార్చి తిరిగి అమర్చింది. లలిత మరింత ఆశ్చర్యపోయింది. "భర్తకు ప్రతిరోజూ టైంటేబుల్ ప్రకారం పుస్తకాలు కూడ తీసిపెట్టుతుందన్నమాట."

"అప్ప ఇటువంటి పెళ్లాం వున్న దీని మొగుడు ఎంత అదృష్టవంతుడు కావాలి? ఇంతమంచి భార్యతో ఆయన ఎంత బాగా వుండాలి నిజానికి! నేనే రాధనైతే ఆయన దగ్గరకువెళ్లి —" బావా, నువ్వు నాతో రెండుకు...?" అని తర్వాత ఏమని అడగాలో తోచక లలిత తత్తరపడింది. మనసులంలో అమె ఒళ్లంతా సిగ్గుతో ముడుచుకుపోయింది. ఇంతలో రాధ "ఏమిటే అలోచిస్తున్నావు?' అని కదిపింది. లలిత ఉలిక్కిపడి 'మరేం లేదు' అంది. కొంచెంసేపటికి పూర్తిగా తేరుకుని—

"సరే కాని, మీవారికి నువ్వంటే ఇష్టమేనా కాదా? సూటిగా చెప్పెయ్" కాదంటే కారణం చెప్పాలని లలిత అడిగింది.

రాధ ముఖం మార్చి- 'ఊహూఁ లేదు. ఆయన నాతో మాట్లాడడు. నేనంటే ఏమాత్రం సహించడు' అంది. 'మరి దానికి కారణమేమిటో?' అడిగింది లలిత.

రాధ 'ఏమిటదీ?' అన్నట్టు చూసింది,

"నువ్వు బాగా అలంకరించుకోవాలి" ఉపాయం చెప్పింది లలిత,

"అతరువాత ఏం చేయాలి?" రాధ ఆతురతగా అడిగినట్టు అడిగింది. లలిత ఉక్కిరిబిక్కిరి అయింది.

"అతర్వాత పార్వతి ఏంచేసింది?" శంకరుడ్ని ముందుకువెళ్లి నట్టు నువ్వూ మీ ఆయన ముందుకువెళ్లి నిల్చోవాలి అని చివరకు అనగలిగింది.

రాధకు ఎక్కడలేని నవ్వు ముంచుకువచ్చింది. నవ్వు అణచుకొంటూ గది అవతల మెట్లదగరకు వెళ్లింది లలితకు ఆపైన ఏమని చెప్పాలో తోచక, అసలు తాను చెప్పేటియగా చెప్పివుండక పోవచ్చునని విసుక్కుంది.

రెండు నిమిషాలు నిశ్శబ్దంగా లలిత కూర్చుంది. రాధ గోడచాటున వుండి నవ్వుకుంటోంది. మెట్లపైన ఎవరో వస్తున్నట్టు పాదాలధ్వని వినిపించింది. మరోక్షణంలో పైపరకూ వచ్చి రాధ నుంచున్నచోట ఆగినవి. 'ఎవరా' అని లలిత ముందుకు వంగితొంగి చూసింది. మెట్లదగ్గర రాధ భర్త రాధజడలోగులాబి పెడ్తూ—"డియర్ ఇవాళ మీ లలితతో కబుర్లలోపడి యీ వరుడిని మర్చిపోతావనుకున్నా! పాపం ఆవిడ ఒక్కర్తే అటూఇటూ తిరుగుతున్నట్టుంది" అంటుండగా, రాధ భర్తనోటిని చేతితో మూస్తూ "ష్" అని నాలిక కర్చుకుంటున్నది "అయ్యయ్యో అది యిక్కడే వున్నదన్నట్టు" అంది.

లలిత తక్కున కూర్చుండి పోయింది.

("అమ్మ, రాధ ఇంతా అంతా దొంగ కాదు!" నోట్లో వేలు పెట్టుకుంటూ అనుకుంది.

పుస్తకాల మధ్యన రాధ. తన భర్తతో నమని పెట్టిన ఎర్రగులాబి పువ్వు, మాతాత్తుగా సిగ్గుతో కెంజాయవారిన లలిత చెంపలు చూసి ఇంతలోనే ఏమి జరిగింది చెప్మా అన్నట్టు తెల్లబోయింది. ★